సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 25, జనవరి 2024 పేజీలు - 8

# బంజారా అఫీషియల్స్ 2024 క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

## మంత్రి సీతక్క ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ, మేజర్‌న్యూస్ః బంజారా అఫీషియల్స్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను, డైరీని బుధవారం హైదరాబాద్ లో సచివాలయంలో ఆవిష్కరించిన రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, హాజరైన నల్లగొండ డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్, తదితరులు.

# ఉమ్మడి జిల్లాలో అవిశ్వాసాల జోరు

## పలు మున్సిపాలిటీలు కాంగ్రెస్ 'హస్త'గతం

## మరి కొన్ని మున్సిపాలిటీల్లో త్వరలో అవిశ్వాస తీర్మానాలు



**ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలు మున్సిపాలిటీలలో అవిశ్వాసాల జోరు కొనసాగుతుంది. ఇటీవల నల్లగొండ మున్సిపాలిటీ చైర్మన్ బిఆర్ఎస్‌కు చెందిన మందడి సైదిరెడ్డి కొనసాగుతుండగా ఆయన పై కాంగ్రెస్ సభ్యులు అవిశ్వాస తీర్మానం పెట్టి హస్త గతం చేసుకున్న విషయం తెలిసిందే. అదే విధంగా సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ బిఆర్ఎస్ చైర్మన్ పై అవిశ్వాసం పెట్టి కాంగ్రెస్ నెగ్గింది. అదే విధంగా భువనగిరి మున్సిపాలిటీలో మొత్తం 35 మంది కౌన్సిలర్‌లు ఉండగా బిఆర్ఎస్ కు 15, కాంగ్రెస్ కు 11, బిజెపి 7, ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందారు. ప్రస్తుతం బిఆర్ఎస్ తరపున 20 మంది, కాంగ్రెస్ నుంచి 9, బిజెపి నుంచి ఆరుగురు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.అవిశ్వాస తీర్మానానికి వీరిలో 31 మంది హాజరయ్యారు. తీర్మానాన్ని బలపరుస్తూ అంతా బిఆర్ఎస్ 16, కాంగ్రెస్ 9, బిజెపి ఆరుగురు చేతులెత్తారు. దీంతో అవిశ్వాస తీర్మానం నెగ్గిందని ప్రకటించారు. సమావేశానికి చైర్మన్, వైస్ చెర్మన్ తోపాటు వారికి మద్దతు దారులైన ఇద్దరు బిఆర్ఎస్ కౌన్సిలర్లు గైర్హాజర్ అయ్యారు. వ్యక్తి గత కారణాల పేరిట తీర్మానానికి ముందే చైర్మన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య, తమ పదవులకు రాజీనామా చేశారు. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ జయబాబు పై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. ఈ మున్సిపాలిటీ లో మొత్తం 15 వార్డులు ఉండగా బిఆర్ఎస్ నుంచి ఏడుగురు, కాంగ్రెస్ నుంచి ఏడుగురు, సిపిఎం నుంచి ఒకరు గెలిపొందారు.

మిగతా 2లో

# పెండింగ్ కేసులు త్వరితగతిన పరిష్కరించాలి

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

## జిల్లా ఎస్.పి. చందనా దీప్తి





**నల్లగొండ జిల్లా బ్యూరో**

జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కుసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలపి సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా చేపట్టిన 16 ఫంక్షనల్ వర్టికల్స్ రిసెప్షన్, క్రైమ్ వర్టికల్, టెక్ టీమ్, స్టేషన్ రైటర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్, తదితర వర్టికల్స్ పటి ష్ట అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్ధవంతమైన సేవలు అంద జేస్తూ సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవీల ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని, దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి, జూదం, పి.డి.ఎస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేకక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్ స్టేట్ హైవేలో ఉన్న అన్ని బ్లాక్ స్పాట్లను పరిశీలించి ప్రమాదాలు గల కారణాలను తెలుసుకొని వాటి నియంత్రణకు కావాల్సిన ఇతర సంబంధిత అధికారులు ట్రాన్స్‌పోర్ట్, ఆర్టీసీ, హైవే అథారిటీ, గ్రామ పంచాయితీ అన్ని శాఖల సమన్వయంతో పని చేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో రోడ్డు భద్రతా కమిటీలను ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్‌లు నిర్వహించాలని అన్నారు. ఓవర్ స్పీడ్, ట్రిపుల్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు న డుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్.బి డిఎస్పీ సోమ్ నారాయణ్ సింగ్, డీఎస్పీ విఠల్ రెడ్డి, నల్లగొండ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, మిర్యాలగూడ డిఎస్పీ వెంకటగిరి, డి.సి.ఆర్.బి. డిఎస్పీ సైదా, సి.ఐలు, ఎస్ ఐలు పాల్గొన్నారు.

# యాదాద్రీశుని సేవలో మంత్రి

## వైటిడిఏ రివ్యూ మీటింగ్‌లో పాల్గొన్న మంత్రి





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు పాల్గొన్న ఆర్ అండ్ బి సినీ ఆటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మంత్రికి పూర్ణకుంభ స్వాగతం పలికిన ఆలయ అర్చకులు వీరికి వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేయగా ఈవో ఎం. రామకృష్ణా రావు లడ్డు ప్రసాదం అందజేశారు. దర్శనం అనంతరం యాదాద్రి వైటీడీఏ అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించి పలు విషయాలపై వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఫిబ్రవరి మొదటి వారంలో దేవాదాయ శాఖ మంత్రి స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్‌తో కలిసి రివ్యూ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. యాదాద్రి అభివృధి పనులతో పాటు జిల్లా అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో యాదాద్రి అభివృద్ధి పనులకు కేటాయించిన నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆరోపించారు. ఆలేరు నియోజకవర్గ పైన ఉన్న కొండ పోచమ్మ రిజర్వాయర్‌లో నీళ్లు ఉన్న ఆలేరు నియోజకవర్గనికి చుక్క నీళ్లు కూడా రాలేదన్నారు. తాగునీరు, సాగునీటి తో పాటు నిరుద్యోగుల సమస్యలు, ప్రతి జిల్లాకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంత్ కె. జెండగే, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య విలేకరులు కావలెను

నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ రూరల్, మిర్యాలగూడ టౌన్, మాడ్గులపల్లి, వేములపల్లి, దామరచర్ల, తిప్పర్తి, త్రిపురారం, నార్కట్‌పల్లి, గుర్రంపోడు, పెద్దవూర, నకిరేకల్, కట్టంగూరు.

సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట, సూర్యాపేట టౌన్, ఆత్మకూర్ (ఎస్), మఠంపల్లి, మండలాల్లో విలేకరులుగా పనిచేయడానికి ఆసక్తి ఉన్న వారు ఈ దిగువన ఉన్న ఫోన్ నెంబర్‌కు సంప్రదించగలరు.

సంప్రదించవలసిన నెంబరు

దోసపాటి సత్యనారాయణ

ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో - 9440137060

## ఆర్‌బిఎస్‌కె టీం చే రక్త పరీక్షలు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : అనేమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా భువనగిరి ఆర్‌బిఎస్‌కె టీమ్-ఏ చే రక్త పరీక్షలు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేమియా ముక్తా భారత్ కార్యక్రమంను బుధవారం వెంకీర్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్‌బిఎస్‌కె భువనగిరి టీం-ఏచే ప్రారంభించారు. 8, 9, 10 తరగతి విద్యార్థులకు హెచ్‌బి పరీక్షలు చేశారు. అందులో ఇద్దరు విద్యార్థులు రక్తహీనతతో బాధపడుతున్నారు. వారిని జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధు, స్వరూప(ఏఎన్‌ఎం), ఫార్మాసిస్ట్ రేణుక ఏఎన్‌ఎం రాజేశ్వరి, శ్రీధర్(ఉపాధ్యాయులు) స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు చేతి కర్రలు పంపిణీ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆరుట్ల ఫౌండేషన్ సౌజన్యంతో బుధవారం చొల్లేరు గ్రామంలో వృద్ధులకు చేతి కర్రలు సర్పంచ్ శ్రీ తోటకూరి బీరయ్య గారి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆరుట్ల ఫౌండేషన్ చైర్మన్ సుశీల యాదగిరిగుట్ట జడ్పిటిసి సభ్యులు తోటకూరి అనురాధ, గ్రామ పాలకవర్గ సభ్యులు ఉప సర్పంచ్ వద్దిగళ్ల బాబు, గవ్వల భాస్కరు, కొక్కలకొండ దేవేందర్, చిన్న కందుకూరు ఉప సర్పంచ్ మహేందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాలో అవిశ్వాసాల జోరు

(మొదటిపేజీ తరువాయి)

తాజా రాజకీయ పరిణామాల్లో బిఆర్ఎస్ నుంచి ముగ్గురు కాంగ్రెస్ నుంచి పది మంది, సిపిఎం నుంచి ఒకరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇద్దరు ఎక్స్ అఫీషియో సభ్యులు ఉన్నారు. నిన్న ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానానికి హాజరైన 13 మంది చేతులెత్తి మద్దతు తెలిపారు. దీంతో చైర్మన్ జయబాబు పై అవిశ్వాసం నెగ్గినట్టు ఆర్డీఓ ప్రకటించారు. ఎన్నికల సంఘం నుంచి అనుమతి వచ్చిన అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఉంటుందని తెలిపారు. అదేవిధంగా బుధవారం హుజూర్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజేశ్వరరావు పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా కాంగ్రెస్ కు మద్దతుగా 22 మంది సభ్యులు మద్దతు తెలిపారు. హుజూర్‌నగర్ మున్సిపాలిటీలో 28 మంది కౌన్సిల్ సభ్యులకు గాను 24 మంది సభ్యులు హాజరై కాంగ్రెస్ కు మద్దతు తెలిపారు. ఇక్కడ చైర్ పర్సన్ అక్షణ ఇటీవలనే కారు దిగి హస్తం పార్టీలో చేరింది. కేవలం త్వరలో వైస్ చైర్మన్ ఎవరు అనేది తేలనుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అవిశ్వాస తీర్మానాల జోరు కొనసాగుతుంది. వీటితో పాటు మిర్యాలగూడ, దేవరకొండ, చండూర్, నందికొండ మున్సిపాలిటీలలో కూడా అవిశ్వాస తీర్మానాలు ప్రవేశ పెట్టే అవకాశాలు లేకపోలేదు. కౌన్సిలర్ల క్యాంపు రాజకీయాలు చైర్మన్ పీఠమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లా పై దృష్టి సారించింది. మరి కొన్ని మున్సిపాలిటీ చైర్మన్‌లపై అవిశ్వాస తీర్మానం కోసం కలెక్టర్లు నోటీసులు జారీ చేసినట్టు తెలుస్తుంది. పలు మున్సిపాలిటీలలో క్యాంపు రాజకీయాలు, విహార యాత్రలలో కౌన్సిలర్లు మునిగి తేలుతున్నారు. పదవులను కాపాడుకునేందుకు బిఆర్ఎస్ పార్టీ కూడా తీవ్ర ప్రయాత్నాలు చేస్తూ ముందుకుసాగుతున్నారు. మరికొన్ని మున్సిపాలిటీల్లో చైర్మన్లు కోర్టును ఆశ్రయిస్తున్నట్లు ప్రతిపక్షం నేతలు పేర్కొంటున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నాడు కారు జోరు ఉండగా..... నేడు హస్తం హవా కొనసాగుతుంది. ఏదేమైనప్పటికి పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలు మున్సిపాలిటీలను దక్కించుకునేందుకు కాంగ్రెస్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లపై అవిశ్వాస తీర్మానాలు పెట్టి పలు మున్సిపాలిటీ పీఠాన్ని హస్తం చేసుకుంటున్నారు.

## లాప్టాప్‌ను బహూకరించిన ఎమ్మెల్యే



మునుగోడు, మేజర్‌న్యూస్ : పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కాకూడదు అని ఉద్దేశంతో ఉన్నత చదువులు కోసం కొంపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త వేదెరే మేఘనా రెడ్డి మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మి దంపతుల చేతుల మీదుగా లాప్టాప్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేదిరే మేఘనా రెడ్డి ఎంతో కష్టపడి ఉన్నత చదువులు చదువుకొని వ్యాపార రంగంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారన్నారు. పేద విద్యార్థులకు తన వంతు సహకారం అందిస్తున్న మేఘనా రెడ్డి సేవలు అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, మండల విద్యాధికారి కూకుట్ల నరసింహ, కొంపెల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లంకల శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ యాదయ్య, మక్కేన అప్పారావు రత్న చారి తదితరులు పాల్గొన్నారు.

## చింతగూడెం పంచాయతీ భవనం ప్రారంభోత్సవం

### ఎమ్మెల్యే ఎన్నికైన తర్వాత చింతగూడెం అభివృద్ధి పనులకు మొదటి సంతకం చేసిన ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి







హాలియా, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మండల పరిధి లోని చింతగూడెం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం చేసిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి. తదనంతరం ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని చింతగూడెం గ్రామానికి అన్ని వసతులు కల్పిస్తానని అన్నారు. చింతగూడెం టూ కనగల్ నల్గొండ ఆర్టీసీ బస్సు లేని కారణంగా సజానాలతో ఫోన్లో మాట్లాడటం జరిగినది. అతి త్వరలో ఆర్టీసీ బస్సులు పునరుద్ధరిస్తానని చెప్పారు. ఎమ్మెల్యే ఎన్నికైన తర్వాత నా మొదటి సంతకం చింతగూడెం అభివృద్ధి పనులకు సిసి రోడ్డు డ్రైనేజ్ నిర్మాణాలకు మొదటిగా సంతకం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బైరెడ్డి కోటిరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి. ఆలియా మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, జిల్లా నాయకులు నారాయణ, ఎండిఓ ఎంపీడీవో చింతగూడెం కార్యదర్శి రెడ్డి, ఎంపిటిసి యాదయ్య, చింతగూడెం సర్పంచ్ లింగమ్మ, ముఖ్య సలహాదారుడు రామయ్య, ఉపసర్పంచ్ కటికం కోటిరెడ్డి, జిల్లా ఎస్సీ యూత్ అధ్యక్షుడు రాము, సుధాకర్ రెడ్డి, కూరాకుల సైదులు. సాంబయ్య, నామ నాగరాజు. నామ ప్రవీణ్, సింగం శ్రావణ్, సింగం వెంకటయ్య పాల్గొన్నారు.

### రాష్ట్ర ఏఐసిసి దీపాదాస్ మున్షిని

## మర్యాదపూర్వకంగా కలిసిన గౌని రాజా రమేష్ యాదవ్



హాలియా, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఏఐసిసి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దీపాదాస్ మున్షీని మర్యాదపూర్వకంగా కలిసిన నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్. హైద్రాబాద్ గాంధీ భవన్‌లో బుధవారం జరిగిన తెలంగాణ రాష్ట్రస్థాయి యువజన కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు సమావేశానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర ఏఐసిసి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దీపాధాస్ మున్షీ మర్యాదపూర్వకంగా కలిసి, నల్గొండ జిల్లాలో గతంలో జరిగిన యువజన కాంగ్రెస్ సమావేశాల గురించి వివరించారు. అనంతరం శాలువ తో సన్మానించిన నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్. అదే విధంగా నల్గొండ జిల్లాలో ఇప్పటివరకు నిర్వహించిన యువజన కాంగ్రెస్ కార్యక్రమాలు గుర్తుచేస్తూ, మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి నిర్విరామంగా కష్టపడిన నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌనీ రాజా రమేష్‌ని, జిల్లా యువజన కాంగ్రెస్ విభాగం నాయకులను దీపదస్ మున్షీ అభినందించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుకు ఈకేవైసి చేయించండి

### - ఇప్పటివరకు 60% జరిగినది



### - తాసిల్దార్ దివ్య రెడ్డి

కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో ప్రతి రేషన్ కార్డు హోల్డర్ ఈకేవైసీ చేయించుకోవాలని తాసిల్దార్ దివ్య రెడ్డి కోరినారు. మండల పరిధిలో ఇప్పటివరకు 60% మాత్రమే ఈకేవైసీ చేయించుకున్నారని, ప్రతి ఒక్కరురేషన్ దుకాణాల వద్దకు,మీసేవ సెంటర్ల వద్దకు వేళ్లీ ఈకేవైసీ చేయించుకోవాలని, జెసి, కలెక్టర్ సూచనలు మేరకే తాము కోరుతున్నామని తహసిల్దార్ దివ్య రెడ్డి, ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ప్రతి ఒక్కరు కూడా రేషన్ కార్డు హోల్డర్లు ఈకేవైసీ చేయించుకోవాలని కోరినారు.

## పసిపాప ప్రాణం తీసిన అధికారులు

### - తెల్లవార్లు బతికిన ప్రాణం డాక్టర్ల చేతిలో మాయం

### - అధికారుల నిర్లక్ష్యమా ? ప్రాణం మటుమాయం !



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : మంగళవారం రాత్రి కొండమల్లేపల్లి పట్టణంలో ఓ పసి కొనకు నవ మాసాలు మోసి జన్మనిచ్చిన తల్లి బిడ్డను (మగ శిశువు) చెత్త కుంపలు వదిలేసి వెళ్ళింది. ఇంటి పక్కల వారు చూసి ప్రాణంతో ఉన్న బిడ్డను ఐసిడిఎస్ అధికారులకు అప్పగించారు. ఐసిడిఎస్ అధికారులు, పోలీస్ అధికారులు, 108 సిబ్బంది పసికోన ప్రాణాలు పోకుండా ఆ పాపను దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని నీలోఫర్ ఆసుపత్రికి చేర్చారు. కానీ నవ మోసాలు మోసిన తల్లి దౌర్భాగ్యంగా బిడ్డను వదిలేసి వెళ్ళింది. ఆ పాపను అక్కున చేర్చుకోవడంలో అధికారులు విఫలమయ్యారా ? నిర్లక్ష్యం వహించారా ? దీనికి కారణం ఐసిడిఎస్ అధికారుల, డాక్టర్ల? ఎవరు? నీ ప్రాణానికి దిక్కూరు ? లక్ష్యం ఎవరిది ? అధికారులు విచారణ జరిపి ఎవరిపై చర్యలు తీసుకుంటారో ఈ ప్రాణానికి మూల్యం ఎవరు చెల్లించుకుంటారు ? ప్రతి క్షణం పై విచారణ జరపాలని కొండమల్లేపల్లి పట్టణంలోని మేధావి వర్గం, స్వచ్ఛంద సంస్థ అధికారులు ప్రశ్నిస్తున్నారు. ప్రాణానికి మూల్యం ఎవరిదో తేల్చాల్సిన అవసరం ఎంతైనా లేకపోలేదు.

# కుటుంబ కలహాలతో ఏఆర్ కానిస్టేబుల్ ఆత్మహత్య



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : కుటుంబ కలహాలతో ఉరి వేసు కొని ఏఆర్ కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన మంగళవారం అర్థరాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ నర్సింగ్ వెంకన్న గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ధర్మాపురం గ్రామానికి చెందిన అ(్రురి సైదులు(41) సూర్యాపేటలో ఏఆర్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తు, కుటుంబ సభ్యులతో కలిసి పట్టణంలోని అంజనాపూరి కాలనిలో నివాసం వుంటుంన్నాడు. కుటుంబ కలహాలతో మంగళవారం రాత్రి సుమారు మూడు గంటల సమయంలో తమ వ్యవసాయ బావి వద్ద వేప చెట్టుకు ఉరివేసుకొని చనిపోయినట్లు మృతుడి తండ్రి జానకిరాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ తెలిపారు. కాగా మృతుడికి ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం చదువుతున్న కుమార్తె, బీటెక్ సెకండియర్ చదువుతున్న కుమారుడు ఉన్నారు.

# విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సస్పెండ్

### - కొత్త ఇంచార్జ్ రమణకు బాధ్యతలు
### - సీనియర్ అధ్యాపకురాలు అరుణకు మొండి చేయి



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో సఏస్సీ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందనే నెపంతో ఆమెను ఉన్నతాధికారుల ఆదేశానుసారం సస్పెండ్ చేసినట్లు ఆర్సీవో అరుణకుమారి బుధవారం తెలిపారు. ఇటీవల పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న దాసరి భార్గవి అనే బాలిక ఆకస్మికంగా మృతి చెందిన విషయంలో ప్రిన్సిపల్ నిర్లక్ష్యంగా వ్యవహరించాలని, ప్రశ్నించిన వారిపై పరుష పదజాలంతో మాట్లాడారని మంగళవారం గురుకుల పాఠశాలలో నిర్వహణ లోపించిందని, విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి డా. నవీన్ నికోలస్కు చేసిన ఫిర్యాదు మేరకు సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఇంకా ముందు విచారణ జరుగుతుందని మరో ఇద్దరు, ముగ్గురు తాత్కాలిక పురుష సిబ్బందిపై కూడ చర్యలు తీసుకోనున్నట్లు ఆమె తెలిపారు. ప్రిన్సిపల్ విజయలక్ష్మి సస్పెండ్ అనంతరం ఇన్చార్జి ప్రిన్సిపాల్‌గా రమణను నియమిస్తున్నట్లు బాధ్యతలు అప్పగించారు. ఐతే కళాశాలలో అరుణ అనే సీనియర్ అధ్యాపకురాలు ఉన్నప్పటికీ ఆమెకు కాకుండా జూనియర్‌కు బాధ్యతలు అప్పగించడం పట్ల పాఠశాల సిబ్బంది విస్మయం వ్యకం చేసున్నారు.

# తూకపురాళ్ల యంత్రంపై అవగాహన

నల్లగొండ జిల్లా అర్బన్ న్యూస్ ః వ్యాపారస్తులు, కూరగాయల మార్కెట్, ఫిష్ మార్కెట్ ఇతర మార్కెట్‌లలో ఉపయోగించే తూకపు రాళ్లను సరి చేసి ముద్రలు వేసి, బుధవారం ప్రకాశం బజారు లోని వ్యాపారులకు లీగల్ మెట్రాలజీ అధికారి వి. శ్రీనివాస్ అవగాహన కల్పించారు. వ్యాపారులు తూకంలో ఎటువంటి మోసాలకు పాల్పడిన ముద్ర వేయని తూకపు రాళ్లను వినియోగించిన లీగల్ మెట్రాలజీ చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆకస్మిక తనిఖీలను జిల్లా లీగల్ మెట్రాలజీ రామకృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

# సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

### సమస్యలను వెలికి తీసేవే పత్రికలు
### ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తాయి
### క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి దంపతులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : జడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి దంపతులు హైదరాబాదు వారి నివాసంలో బుధవారం సూర్యా దినపత్రిక డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా పని చేస్తాయని, సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకొచ్చినప్పుడే సమస్యలు పరిష్కారం కావడానికి ఎక్కువ దోహదపడతాయని అన్నారు. సూర్య దినపత్రిక రాష్ట్రంలోనూ, దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాలలో సైతము వార్తలు నిర్భయంగా నిర్మొమాటంగా రాయటకు వెనకాడ బోదని, నిజమైన సమస్యలను నిర్మొమాటంగా రాసినప్పుడే జర్నలిజం అంటారని అన్నారు. ఎప్పటికప్పుడు సమస్యలను వెలికి తీసి వార్తలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యత పత్రిక పైన ఉంటుందని అన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ డైరీ కార్యక్రమంలో కృష్ణరాయిని పెల్లి సర్పంచ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# 18 నెలల ఆర్య శ్రీకి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు

### మాల్ వెంకటేశ్వర్‌నగర్ అంగన్‌వాడి టీచర్ మనవరాలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : హైదరాబాద్‌లోని నాగోల్‌కు చెందిన గుండ సాయి సందీప్, శ్రీజ దంపతుల కుమార్తె గుండ సాయి ఆర్యశ్రీ కేవలం 18 నెలల వయసులో "తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్"లో చోటు దక్కించుకుని అపురూపమైన మైలురాయిని సాధించింది. ఆమె 12 నెలల వయస్సులో ఉన్నప్పుడు, జంతువులు, పక్షులు, కూరగాయలు, పండ్లు, శరీర భాగాలు, చర్యలు, గృహోపకరణాలను కలిగి ఉన్న పజిల్‌లను పరిష్కరించడం 100 ఫ్లాష్‌కార్డ్‌లను గుర్తించడం ద్వారా ఆమె తన సామర్థ్యాలను ప్రదర్శించింది. ఆమె 18 నెలలకు చేరుకునే సమయానికి, ఆమె అప్పటికే ఏ నుండి జెడ్ వరకు ఫోనిక్స్‌లో ప్రావీణ్యం సంపాదించింది, 5 రైమ్‌లను నేర్చుకుంది, 1 నుండి 10 వరకు సంఖ్యలను గ్రహించింది, 9 విభిన్న రంగులను గుర్తించగలదు. ఆమె ప్రతిభకు తగిన గుర్తింపు డాక్టర్. చింతపట్ల వెంకటాచారి వల్ల లభించింది. ప్రత్యేకించి 'ఏ' నుండి 'జెడ్ వరకు' వర్ణమాలను పఠించడం, 5 రైమ్‌లను చదవడం, 1 నుండి 10 వరకు లెక్కించడం, 9 రంగులను గుర్తించడం సంక్లిష్టమైన 3-కార్డ్ పజిల్‌లను పరిష్కరించడంలో ఆమె సామర్థ్యం. మరిన్ని అవార్డులతో చిట్టితల్లి ఆర్యకి మంచి భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నాము. చిం తపల్లి ఐసిడిఎస్ సిబ్బంది, పలువురు శుభాకాంక్షలు తెలిపారు. మాల్ వెంకటేష్ నగర్ 1 అంగన్‌వాడి టీచర్ పారిజాతను వారి మనవరాలు కావున ప్రతి ఒక్కరూ అభినందించారు.




### కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# 10వ తరగతి విద్యార్థులకు మెటీరియల్ పంపిణి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : హైదరాబాద్ కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ అడపాల వాణి మాట్లాడుతూ కస్తూరి ఫౌండేషన్ ద్వారా ఎంతోమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి చరణ్‌కి ప్రత్యేకమైన అభినందనలు తెలియజే స్తూ మా పాఠశాలకు కావలసిన మౌలిక వసతుల గురించి కస్తూరి ఫౌండేషన్ సభ్యులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కస్తూరి ఫౌండేషన్ సభ్యులు రామకృష్ణ, జహంగీర్, వెంకటేశ్వర్లు, పిఆర్టియు చింతపల్లి మండల శాఖ అధ్యక్షుడు సుధీర్ కుమార్, ఉపాధ్యాయలు, విద్యార్థులు పాల్గొన్నారు.

### బదిలీ పై వెళ్లిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు

# డాక్టర్ అడపాల వాణికి ఘనంగా సన్మానోత్సవం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : గత సెప్టెంబర్‌లో జరిగిన బదిలీలలో కుర్మేడు పాఠశాల నుండి బదిలీ పై వెళ్లిన ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్. అడపాల వాణిని 24-01-2024న జెడ్‌పిహెచ్‌ఎస్ కుర్మేడు పాఠశాలలో ఘనంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ పాల్గొని వాణి ప్రధానోపాధ్యాయురాలు కుర్మేడు పాఠశాలకు చేసిన సేవలను కొనియాడుతూ పాఠశాల అభివృద్ధి పదంలో నడవడానికి, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగటంలో మేడం కృషిని అభినందించారు. ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఎంపీటీసీ కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, దండి నర్సిరెడ్డి, ఉపసర్పంచ్ జంగయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, స్వర్ణ కుమారి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు "యేసుక్రీస్తు" సువార్త ప్రచారం

### -పాస్టర్ క్రిస్టోపర్

భువనగిరి(ఆలేరు), మేజర్‌న్యూస్ ః "యేసుక్రీస్తు"మహిమలను ఇంటింటికి ప్రచారంలో భాగంగా శ్రీ రామగిరి గ్రామము లాల్‌తండాలో పాస్టర్.క్రిస్టోపర్, పాస్టర్. ఎలియా ఆద్వర్యంలో సువార్త ప్రచారాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దైవజనులు,విశ్వసులు యాత్రిక విశ్వాస "యువ దళం దండు""క్రీస్తు గీతాలు"పాడుతు కరపత్రాలను ప్రజలకు పంచుతు, ఉచితంగా "బైబుల్"లను పంచారు. ఈ సువార్త ప్రచారంలో భక్తజనులు పాల్గోన్నారు.

# నిజాలను నిర్భయంగా వెలికి తీసేది సూర్య దినపత్రిక

## – సూర్య దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

## – నిత్యం ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లటలో సూర్య దినపత్రిక కృషి అభినందనీయం

## కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటి రెడ్డి లక్ష్మి



మునుగోడు, మేజర్‌న్యూస్ : నిజాలను నిర్భయంగా వెలికి తీసేది సూర్య దినపత్రిక అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. బుదవారం మండలంలోని కొంపల్లి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూర్య దినపత్రిక 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి అధికారులకు మధ్య వారధిగా,బడుగు బలహీన వర్గాలకు అండగా నిత్యం ప్రజల పరిష్కారం కోసం నిజాలను నిర్భయంగా వెలికి తీయడంలో సూర్య దినపత్రిక అండగా నిలిచిందన్నారు. ప్రజా సమస్యల కోసం పాటు పడుతూ అధికారులతో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళుటలో సూర్య దినప త్రిక విలేకరులు చేస్తున్న కృషి అభినందీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కోమటి రెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి, డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీని వాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, సర్పంచులు జాల వెంకటేశ్వర్లు, తాటికొండ సైదులు, జక్కలి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు చెరుకుపల్లి వెంకన్న, ఎండీ అన్వర్, బోయపర్థి ప్రసాద్, బోయ సురేష్, జంగికి నాగరాజు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుంభంని సన్మానించిన పాస్టర్ల బృందం

భువనగిరిటౌన్, మేజర్‌న్యూస్ః భువనగిరి మండల పాస్టర్ల బృందం ఆద్వర్యంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డిని స్దానిక గ్రేస్ చిల్డ్రన్ హోమ్‌లో ఘనంగా సన్మానించారు. అనంతరం మండల పాస్టర్ల ఫెలోషిప్ ఆద్వర్యంలో 2024 నూతన సంవత్సరపు క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కుంభం చేతుల మీదగా ఆవిష్కరింపజేసారు. ఈ కార్యక్రమములో కాంగ్రేస్ సీనియర్ నాయకులు తంగళ్లపల్లి రవి కుమార్,కౌన్సిలర్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,కుక్కదూవు సోమయ్య,చల్లగురుగుల రఘుబాబు ,భువనగిరి పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్,పాస్టర్లు బిజీఎం డైరెక్టర్ పాస్టర్ జాన్‌ప్రసాద్,దినాకర్,పాల్‌రాజ్, సుదర్శన్, డేవిడ్, సుధాకర్, జాన్సన్, పాల్,ఆంద్రయ,పోచయ్య తదితరులు పాల్గొన్నారు.




బిఎన్‌జి 2

# భువనగిరి ఎంపిపి నరాల నిర్మలకు ఎంపీటీసీల మద్దతు

భువనగిరిటౌన్ మేజర్‌న్యూస్ః ఇటీవల ఎన్నికల ముందు బీఆర్‌ఎస్ పార్టీ భువనగిరి ఎంపిపి నరాల నిర్మాల కాంగ్రేస్ పార్టీలో చేరడం జరిగినది. అందుకు భువనగిరి మండలానికి చెందిన వివిధ గ్రామాల ఎంపీటీసీలు అందరు ఎంపిపి నరాల నిర్మలకు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ సందర్బంగా పలువురు మాటలాడుతు ఎంపిపి అందరి ఎంపీటీసీల నిర్ణయాల మేరకు మండల పరిషత్ తీర్మానాల మేరకు నిర్ణయాలు తీసుకుంటున్నారని తెల్పారు. ఇటివల కొంత మంది ఎంపీటీసీలు దురుద్దేశ్యంతో ఎంపిపికి సంపూర్ణ మద్దతులేదని,వారి ఇచ్చిన తిర్మాణ చెల్లనేరదని తెల్పారు. భువనగిరి ఎంపిపి నరాల నిర్మల పూర్తి కాలం ఎంపిపిగా కొనసాగుతారని తెల్పారు. ఈ కార్యక్రమములో కూనూరు ఎంపిటిసి పాశం శివానంధ్,చందుపట్ల ఎంపీటీసీ బొక్క కొండల్ రెడ్డి,తుక్కాపురం ఎంపీటీసీ రాసాల మల్లేష్,పచ్చర్లబోడు తండా ఎంపీటీసీ గుగులోతు సుజాత,బొల్లెపల్లి ఎంపీటీసీ గడ్డమీది చంద్రకళ,నందనం ఎంపీటీసీ మట్ట పారిజాత మద్దతును తెల్పారు.

# అంబేద్కర్ జయంతి రోజున అంబేద్కర్ భవనంను ప్రారంభిస్తాం

## – ఎమ్మెల్యే కుంభం



యాదాద్రిభువనగిరి సూర్యప్రతినిధిః రానున్న అంబెద్కర్ జయంతి రోజున అంబెద్కర్ భవనంను ప్రారంబించడం జరుగుతుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు. ఈ సందర్బంగా భువనగిరి పట్టణం సింగన్నగూడెం బైపాస్ వద్ద నిర్మితమౌతున్న అంబెద్కర్ భవన నిర్మాణ పనులను సంబందిత అధికారులతో కలసి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాటలాడుతు ఉమ్మడి జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తన ఎంపిగా ఉన్న సమయంలో అంబెద్కర్ భవన నిర్మాణం కోసం రూ॥60లక్షల నిధులను విడుదల చేయడం జరిగినదని అందుకు మంత్రికి ప్రత్యేక ధన్యవాదంలు తెల్పారు. అదేవిదంగా తన వంతుగా తన నిధుల నుండి మరో రూ॥40లక్షల నిధులను కేటాయించి భవన నిర్మాణం త్వరితగతిన నిర్మాణం జరిగే విధంగా అందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారిని ఆదేశించారు. రానున్న ఎప్రెల్ 14వరకు నిర్మాణం పూర్తి చేసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే అయిన తరువాత నియోజక వర్గంలో అంబెద్కర్ భవనంను పూర్తి చేయుటకు తనకు తక్కిన అదృష్టం అని తెల్పారు. ఈ భవనంను రోల్డ్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని తెల్పారు. ఈ భవనం డబ్బా అకారంలో ఉన్నడడం చూచి అధికారలను మందలించడం జరిగినది. ఈ భవనంనకు పోర్టికో గ్రీనరీ వెలివేషన్, కారు పార్కింగ్,లిఫ్ట్ సౌకర్యాలను కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో మాజీ భువనగిరి మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్,ప్రమోద్ కుమార్, తంగళ్లపల్లి రవికుమార్,బీసుకుంట్ల సత్యనారాయణ,భువనగిరి పట్టణ కాంగ్రేస్ అద్యక్షులు కూర వెంకటేశ్,బట్టు రామచంద్రయ్య,పడిగెల రేణుక ప్రదీప్,ఈరపాక నరసింహ,నాగారం అంజయ్య,డి.రాములు,బర్రె సుదర్శన్,దర్గాయి నర్సింగ్‌రావు,బుగ్గ మైసయ్య,కర్తాల శ్రీనివాస్,చిలకమర్తి గణేష్,కంచనపల్లి నర్సింగ్‌రావు,రాజు,శివ,డాకూరి ప్రకాశ్,అందె నరేష్,నాగరాజు,మల్లేష్,దర్గాయి దేవేందర్, కృష్ణయాదవ్,కైరంకొండ వెంకటేశ్,జగన్,రవీందర్‌రెడ్డి,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# అనాథ చిన్నారులకు 50 వేల ఆర్థిక సాయం అందజేసిన లైన్స్ క్లబ్

నేరేడుచర్ల రూరల్ న్యూస్ః తల్లిని కోల్పోయి తండ్రికి దూరమై అనాథలుగా మిగిలి అమ్మమ్మ దగ్గర ఆశ్రయం పొందుతున్న ముగ్గురు చిన్నారులకు వారి దీనగాథను గుర్తించి లైన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో బుధవారం నాడు 50 వేల రూపాయల నగదు సహకారాన్ని అందజేశారు. నేరేడుచర్ల మండలం మేడారం గ్రామానికి చెందిన భీమన సైదమ్మ కూతురు వేముల శాంత అదే గ్రామంలో వివాహం చేయగా వారికి జన్మించిన ముగ్గురు ఆడపిల్లలు పుట్టిన తర్వాత అనారోగ్యంతో కూతురు శాంత చనిపోగా కూతురి భర్త వేరే వివాహం చేసుకొని పిల్లలను అనాథలుగా వదిలేసి వెళ్లిపోవడంతో అమ్మమ్మ భీమన సైద మ్మ ఎలాంటి ఆస్తిపాస్తులు లేకున్నా.... ఉండటానికి సొంత గూడు లేకున్నా సైదమ్మ నేరేడుచర్లకు వచ్చి ఇండ్లలో పని చేసుకుంటూ జీవనం సాగిస్తూ పిల్లలను సాకుతుంది. పెద్ద పాప ఆరో తరగతి చదువుతుండగా రెండో పాప అంగన్వాడి బడికి, మూడవ పాప ఇంటివద్దనే ఉంటుంది. వారి దీనగాథ తెలుసుకున్న లైన్స్ క్లబ్ సభ్యులు పూర్వాధ్యక్షులు పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి పదివేల ఆర్థిక సహాయం ప్రకటించగా మిగిలిన సభ్యులందరి సహాయ సహకారాలతో 50 వేల రూపాయలు సమకూర్చి ఆ కుటుంబానికి అందజేయడం జరిగింది. లైన్స్ క్లబ్ అధ్యక్షుడు చెల్లా ప్రభాకర్ అధ్యక్షుడు జరిగిన ఈ కార్యక్రమంలో పూర్వాధ్యక్షుడు డిసి, జెడ్సిలు, బట్టు మధు, ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి, కొనతం సీతారాం రెడ్డి, సుంకర క్రాంతి కుమార్, కట్ట శ్రీనివాస్ రెడ్డి, సూరిబాబు, యూసుఫ్, కీత కనకరావు, రంగా రెడ్డి, భువనగిరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ మున్సిపల్ వైస్‌చెర్మన్‌పై నెగ్గిన అవిశ్వాసం

## – హుజూర్‌నగర్ మున్సిపల్ వైస్ చెర్మన్ హస్తగతం

## – మెజార్టీ కౌన్సిలర్ల మద్దతు కాంగ్రెస్‌కే

## – వైస్‌చెర్మన్‌గా యువనాయకుడు కోతి సంపత్‌రెడ్డి..?

హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ : హుజూర్‌నగర్ మున్సిపల్ వైస్‌చెర్మన్ జక్కుల నాగేశ్వరరావుపై కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్ అవిశ్వాసం ప్రకటించిన నేపద్యంలో బుధవారం పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో హుజూర్‌నగర్ ఆర్డిఓ ఎన్.జగదీశ్వర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన అవిశ్వాస తీర్మాన సమావేశంలో మున్సిపల్ వైస్‌చెర్మన్ జక్కుల నాగేశ్వరరావుపై అవిశ్వాసం నెగ్గింది. ప్రస్తుతం మున్సిపాలిటీలో 28 కౌన్సిలర్లు, స్దానిక ఎమ్మెల్యే, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఎక్స్‌ఫీసియా మెంబర్‌గా ఉండడంతో మొత్తం 29 మున్సిపల్ సభ్యులుగా ఉన్నారు. అవిశ్వాస తీర్మాన సమావేశంలో 24 మంది సభ్యులు హజరై అందులో బిఆర్‌ఎస్ పార్టీ కౌన్సిలర్లు అట్లూరి మంజుల, జక్కుల వీరయ్య అవిశ్వాసానికి వ్యతిరేకంగా చేతులెత్తడంతో అవిశ్వాసానికి 22 మంది కౌన్సిలర్లు మద్దతు తెలపడంతో అవిశ్వాసం నెగ్గింది. అవిశ్వాస తీర్మానానికి గ్రైహజరైన బిఆర్‌ఎస్‌కు చెందిన కౌన్సిలర్లు వైస్‌చెర్మన్ జక్కుల నాగేశ్వరరావు,గుండా ఫణికుమారి,కెల్‌యన్ రావు, దొంగరి మంగమ్మతోపాటు ఎక్స్‌ఆఫీసియో సభ్యుడిగా ఉన్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా ఈ సమావేశానికి గైర్హాజరైనారు. ఈనెల 6న జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ హుజూర్‌నగర్ మున్సిపల్ కౌన్సిలర్లు మొత్తం 28 మందికి ఈనెల 24న అవిశ్వాసం నిర్వహిస్తున్నట్లు నోటిసులు జారీచేయడంతో వైస్‌చెర్మన్‌పై అవిశ్వాసం నిన్నటి వరకు రసవత్తరంగా మారింది. ఇటివల జరిగిన శాసనసభ ఎన్నికలలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో అధికారంలోకి రావడంతో ఉమ్మడి నల్లగొండ వ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటిలో రాజకీయ సమీకరణలు పూర్తిగా తారు మారయ్యాయి. దీనికి తోడు ప్రసుత్తం హుజూర్‌నగర్ మున్సిపల్ చెర్మన్ గెల్లి అర్చన కాంగ్రెస్ పార్టీలో ఉండడంతో వైస్ చెర్మన్ పదవి కూడా కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. 2020జనవరిలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 7 కౌన్సిలర్ స్దానాలు,సిపిఎం 1కౌన్సిలర్, బిఆర్‌ఎస్ 20 స్దానాలు గెలు పొందాయి. కాగా అసెంబ్లి ఎన్నికల సమయంలో మున్సిపల్ చైర్మన్ అర్చనతో పాటు మరి కొందరు కౌన్సిలర్లు నాడు ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం జరిగిన శాసనసభ ఎన్నికల్లో పూర్తిగా కాంగ్రెస్ విజయడంక మోగించడంతో అటు రాష్ట్ర, ఇటు దేశరాజకీయల్లో కీలక పాత్రపోషించిన స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ సిఎం రేవంత్‌రెడ్డి కేబినేట్‌లో కీలక మంత్రిగా ఉండడంతో జరిగిన రాజకీయ సమీకరణల్లో భాగంగా భారీగా బిఆర్‌ఎస్ నుండి మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో అవిశ్వాసం నెగ్గింది. దీంతో వైస్ చెర్మన్ పీఠం కాంగ్రెస్ దక్కించుకుంది. ఇదిలా ఉండగా మున్సిపల్ వైస్‌చెర్మన్‌గా యువనాయకుడు కోతి సంపత్‌రెడ్డిదక్కనున్నట్లు సమాచారం.

# కళాకారుడు గుండు వెంకటేశ్వర్లు గౌడ్‌కి సన్మానం

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : శ్రీశ్రీ కళావేదిక నిర్వాహకులు కత్తి మండ ప్రతాపు, కొల్లు రమాదేవి ఆధ్వర్యంలో హైదరాబాదులోని చిక్కడపల్లి లో త్యాగరాయ గాన సభలో గరిడేపల్లి మండలానికి చెందిన కీతవారిగూడెం నివాసి గుండు వెంకటేశ్వర్లు గౌడ్ నట వైభవ కిరీటి 2023 అంతర్జాతీయ పురస్కారం అందుకున్నారు. కాగా ఆయనను శ్రీశ్రీ కళావేదిక సాహితీ సౌరభాలు నిర్వాహకులు పూలమాలతో, శాలువాతో సన్మానించి పురస్కారం అందజేశారు. చిన్నతనం నుంచి సుమారు 30 ఏళ్లు కళా రంగంలో కళాకారుడిగా చేసిన విశిష్టమైన సేవలను ఆ సంస్థ వారు గుర్తించి ఈ నెల 21 న ఆదివారం అవార్డు అందజేసినట్లు గుండు వెంకటేశ్వర్లు గౌడ్, బుధవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. తనకు ఈ అవార్డు రావడంతో కీతవారిగూడెం గ్రామ ప్రజా ప్రతినిధులు, ప్రజలు, కళా అభిమానులు, శ్రే యోభిలాషులు, బుంధుమిత్రులు ఆయనను అభినందించారు. అదే విధంగా కిన్నెర కళాకారుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత దర్శనం మొగులయ్య వెంకటేశ్వర్లు గౌడ్ కి అవార్డు రావడం పట్ల ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు






డిండి, మేజర్‌న్యూస్ ; జాతీయ బాలికా దినోత్సవాల సందర్భంగా బుదవారం డిండి మండల పరిదిలోని ప్రభుత్వ ప్రవేటు విద్యాసంస్తలు, అంగన్‌వాడి కేంద్రాల్లో బాలికలకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించినట్లు అంగన్‌వాడి సూపర్ వైజర్ రెణుకా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జర్గిన కార్యక్రమాల్లో వక్తలు మాట్లాడుతు వివక్షతో ఆడపిల్లల స్వేచ్చను హరించవద్దని వారిని ఎదగనిద్దామ్ అంటు ఆడపిల్లలను పుట్టనిద్దామ్, బతకనిద్దాం.. చదవనిద్దాం.. ఎదగనిద్దాం.. ఆడపిల్ల దేశానికే గర్వ కారణమంటు నినదించారు. బాలికల హక్కుగురించి , స్వేచ్చా సమానత్వం గురించి ఆవగాహాన కల్పించారు. సమాజంలో నిత్యం ఎక్కడో కచోట జర్గుతున్న అగాయిత్యాలను ఆరికట్టలాని, లైంగిక వేదింపులు ఇంకా జర్గుతున్నయని, వాటిని అందరు బయటపెట్టడానికి ముందుకు రావడం లేదని, వాటిని కటినంగా హరికట్టాల్సిన అవసరం వుందని అన్నారు. అనేక చట్టాలు అమలులో వున్నా అవి జర్గుతునే వుండడం దురదృష్టకరమెనవని అన్నారు. దేశంలో వున్న చట్టాలను స్త్రీలు వినియోగించుకుంటే స్త్రీ శక్తిని ఎవరం అడ్డుకోలేమని కొందరు అన్నారు. ఈ లాంటి ఉత్సవాల్లో తప్పితే మరేప్పుడు గుర్తకు రావని మరికొందరు అన్నారు. ఈ సందర్బంగా బాలికలకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యకరమయంలో ఆ యా ఉన్నత పాఠశాలల ప్రదానోపాద్యాలు, ఉపాద్యాలు, అంగన్‌వాడి సూపర్లు, అంగన్‌వాడి కార్యకర్తలు లావన్య, చంద్రకళ, మంగమ్మ, సత్యవాణి తదితరులు పాల్గోన్నారు.

**కనగల్లు :** జాతీయ బాలికల దినోత్సవంను మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో



బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపరైజర్లు శ్రీలత, మంజుల మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్నారు. బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరూ పాటు పడాలన్నారు. స్త్రీ పురుష నిష్పత్తి లేకుండా అందరూ సమాన జీవనం కొనసాగిస్తూ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్నారు. స్కూల్ డ్రాప్ అవుట్లేకుండా విద్యను అభ్యసించాలని, బాల్యంలోనే పోషకాహార లోపం లేకుండా అంగన్వాడీల ద్వారా పోషకాహారం అందిస్తున్నామన్నారు. ప్రతి అమ్మాయి భవిష్యత్తులో తనను తాను రక్షించుకొనుటకు కరాటే నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్రామిరెడ్డి, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచరు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**శాలిగౌరారం :** బాలికలను ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి



చేయాలని ఐసీడీఎస్ సూపర్వైజర్లు జ్యోతి, భవాని తెలిపారు. బుధవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో జెఎంజె పాఠశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా సూపర్వైజర్లు మాట్లాడుతూ ఆడపిల్లల హక్కుల గురించి చైతన్యం కల్పించడం, బాలిక విధ్య ప్రాముఖ్యత, వారి ఆరోగ్యం, బాల్యవివాహాలపై అవగాహన పెంచడం వంటివి జాతియ బాలికల దినోత్సవ లక్ష్యలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జానయ్య, అంగన్‌వాడీ టీచర్లు మరియు కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.





**నూతనకల్ :** నేటి బాలికలే రేపటి సమసమాజ నిర్మాతలనీ సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి సమాజంలో బాలికలను కాపాడుకుంటేనే రేపటి సమాజ పురోభివృద్ధికి తోడ్పడివారు సమ సమాజ నిర్మాతలవుతారనీ, ఇప్పటికే అనేక ఉన్నత సామాజికవర్గ ప్రజలు బాలికలను విస్మరించడంతో పురుషులకి వివాహ సమయంలో స్త్రీల కొరత ఏర్పడిన విషయాన్ని గుర్తుంచుకోవాలని, లేనట్లయితే సమాజ మనుబడ ఆగిపోతుందని కావున నేటి బాలికలను సంరక్షించుకోవలసిన బాధ్యత మనందరిపైన ఉన్నదని సూచించారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాలికలకు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవింగ్‌లో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలి

## ఆర్టీఓ రాచకొండ బాబు

కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : డ్రైవింగ్‌లో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని ఆర్టీఓ రాచకొండ బాబు అన్నారు. కోదాడ ఆర్టీసీ డిపోలో డ్రైవర్స్ డే ఘనంగా నిర్వహించారు. 25 సంవత్సరాలుగా ఎలాంటి ప్రమాదాలు లేకుండా డ్రైవింగ్ వృత్తి నిర్వహించిన సైదులను ఘనంగా సన్మానించారు. ఎస్ ఎస్ రావు, డిపో మేజర్ శ్రీహర్ష, అసిస్టెంట్ మేనేజర్ బి సైదులు, ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ రెడ్యా, డ్రైవింగ్ ఇన్ స్పెక్టర్ జీ ఎం రావు, డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.

# చిమిర్యాల పీఏసీఎస్ అధ్యక్షుడిగా కొత్తా రఘుపతి

కోదాడ, మేజర్ న్యూస్ : చిమిర్యాల పీఏసీఎస్ అధ్యక్షుడిగా కొత్తా రఘుపతి, ఉపాధ్యక్షుడిగా పత్తిపాక రామకృష్ణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాలకవర్గం అవిశ్వాసం నిర్వహించిన తదుపరి నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకున్నారు. తమ నియామకానికి సహకరించిన మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి, మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు, ముత్తవరపు పాండురంగారావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, వంగవేటి రామారావులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

కోదాడ, మేజర్ న్యూస్ : ప్రభుత్వాసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని కాయకల్ప టీం డాక్టర్ కలీం, అమీర్ అన్నారు. పట్టణంలోని ఆస్పత్రిలో సౌకర్యాలు, రోగులకు అందుతున్న చికిత్స తదితర అంశాలను పరిశీలించారు. హాస్పిటల్ నిర్వహణ పట్ల సూపరింటెండ్ దశరథను ప్రత్యేకంగా అభినందించారు. డాక్టర్లు వెంకటేశ్వర్లు, సురేష్, నరసింహ, మమత, లక్ష్మణ్, మంగమ్మ, స్రవంతి, సతీష్ పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

చిలుకూరు, మేజర్‌న్యూస్ : సీపీఎం నాయకుల ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సాగర్ నీటిని విడుదల చేయాలని కోరారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ కరుణశ్రీకి వినతి పత్రం అందజేశారు. నాయకులు జె నర్సింహారావు, వేనేపల్లి వెంకటేశ్వరరావు, నాగాటి రాములు, వెంకటయ్య,లింగయ్య, వీరస్వామి, కృష్ణ పాల్గొన్నారు.

# కర్పూర ఠాగూర్‌కు భారతరత్న ఇవ్వటం సంతోషకరం

నేరేడుచర్ల రూరల్ మేజర్‌న్యూస్: బీహార్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, స్వాతంత్ర్యయ సమరయోధుడు, రెండు సార్లు బీహార్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, ఒకసారి ఉప ముఖ్యయంత్రిగా పని చేసిన ఠాగూర్ కు భారతరత్న అవార్డు ఇవ్వటం సంతోషకరమని బీసీ సంక్షేమ సంఘం నాయకుడు మిడిసిన మెట్ల సతీష్ హర్షం వ్యక్తం చేశారు. వెనుకబడిన నాయి బ్రాహ్మన కుటుంబంలో పుట్టిన ఆయన విద్యార్థి దశ నుంచి ఆల్ ఇండియన్ స్టూడెంట్ ఫెడరేషన్ లో చేరి క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. భారతదేశ స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొని 36 నెలలు జైలు జీవితం గడిపారని అన్నారు. 1978 సంవత్సరంలో ప్రవేశపెట్టిన బీసీ రిజర్వేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులపై విద్యా, వైద్యం, మద్యపాన నిషేధం పై విద్యార్థులకు ఒక టీచర్‌గా జాతీయ భావాలకు అనుగుణంగా మార్చాలని అన్నారు. బీహార్ రాష్ట్రంలో సంస్కరణలు అమలు కు శ్రీకారం చుట్టిన మనోహర్ లోయ సామ్యవాద సిద్దాంతాలను, బిఆర్ అంబేద్కర్, గాంధీ,జ్యోతిరావు పేలే ఆశయాలకు అనుగుణంగా పని చేశారని పేర్కొన్నారు. సోషలిస్టు నేతగా దేశ వ్యాప్తంగా ఓబిసి, ఎంబీసీ బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన జననాయక్ కర్పూర ఠాగూర్ కు 100 జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇవ్వడం సంతోషకరమని, కేంద్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## 2024 బిపిడిపి ప్రణాళిక తయారి పై

# ఈ నెల 27 మండల ప్రత్యేక సమావేశం

నడిగూడేం,మేజర్‌న్యూస్:మండల కేంద్రం లొని మండల పరిషత్ కార్యాలయం లో ఈ నెల27న ఎంపీపీ యాతాకుల జ్యోతి మధు బాబు అధ్యక్షతన 2024 బిపిడిపి ప్రణాళిక తయారి పై ఈ నెల 27 మండల ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ ఇమామ్ ఒక ప్రకటన లో తెలిపారు.ఇట్టి సమావేశానికి గౌరవ సభ్యులు,మండల స్థాయి లొని వివిధ శాఖల అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

# రేపు జరిగే నూతన ఓటర్ల సమ్మేళనం విజయవంతం చేయండి



యాదాద్రి భువనగిరి, మేజర్‌న్యూస్: భారతీయ జనతా యువ మోర్చా పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక బిజెపి జిల్లా కార్యాలయంలో బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కనుకుంట్ల రమేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేవైఎం భువనగిరి జోనల్ ఇంచార్జ్ పట్నం కపిల్ మాట్లాడుతూ ఇక వికసిత భారత్ సంకల్ప యాత్రలో భారతీయ జనతా యువమోర్చా మొదటి సారి ఓటర్లతో కనెక్ట్ అవుతుంది. బీజేవైఎం ఆధ్వర్యంలో ఈ నెల 25న స్థానిక నవభారత్ డిగ్రీ కళాశాలలో నూతన ఓటర్లు సమ్మేళనం నిర్వహిస్తుంది. ఈ నమో నూతన ఓటర్ల సమ్మేళనం సమ్మెనంలో గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రసంగించడం మనకు గర్వ కారణం. నమో నూతన ఓటర్ సమ్మేళనం కోసం అన్ని స్థాయిల బీజేవైఎం కార్యకర్తలు విద్య సంస్థలు కళాశాలలో కోచింగ్ సెంటర్లు సందర్శించి తొలిసారి ఓటు హక్కు వినియోగించుకున్న నూతన ఓటర్లతో కలిసి ఈ సమ్మేళనానికి తప్పక హాజరయ్యే విధంగా చూడాలని ఆయన పిలుపునిచ్చారు. నేడు అనగా 25 జనవరి 2024 ఉదయం 11 గంటలకు స్థానిక శ్రీనవభరత్ డిగ్రీ కళాశాలలె నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నాగు నరేష్, ప్రధాన కార్యదర్శి, భారతీయ యువ మోర్చా భువనగిరి పట్టణ శాఖ.

# బెల్ట్ షాపులతో మహిళల పై పెరుగుతున్న నేరాలు

## మునుగోడు తరహాలో బెల్టు షాపులను ఎత్తివేయాలి

## రౌండ్ టేబుల్ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి పిలుపు



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : విచ్చలవిడి మద్యంతో జిల్లాలో నేరాలు పెరిగిపోతున్నాయని తక్షణమే యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం బెల్టు షాపులను ఎత్తివేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో "విచ్చలవిడి బెల్టు షాపులు–పెరుగుతున్న నేరాలు" అనే అంశంపై ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షురాలు జిట్టా సరోజ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ నూతన ఆదాయ మార్గాలను సృష్టించాల్సిన పాలకులు మద్యాన్ని ఆధారంగా చేసుకొని మద్యం పైన వచ్చే ఆదాయం ఆధారంగా ప్రభుత్వాలు నడపడం అనేది దుర్మార్గమన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన విచ్చలవిడి బెల్ట్ షాపుల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో పసిపిల్లల నుండి మొదలుకొని పండు ముసలి వరకు 'మద్యమనే' వ్యసనానికిలోనై మహిళలపై ఆకృత్యాలకు పాల్పడుతున్నారని వారన్నారు. పట్టణ ప్రాంతాలలో గంజాయి డ్రగ్స్ ప్రభావం విపరీతంగా ఉందని వీటి పైన కూడా ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేకమైన దృష్టి పెట్టి నియంత్రించాలని కోరారు. విచ్చలవిడి మద్యం అమ్మకాల ద్వారానే మహిళలపై అఘాయిత్యాలు ఎక్కువయ్యాయని వారన్నారు. మునుగోడు నియోజకవర్గంలో బెల్టు షాపు లేని వ్యవస్థను అక్కడ ఎమ్మెల్యే తీసుకురావడం శుభ పరిణామం అన్నారు. మునుగోడు తరహాలోనే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం బెల్ట్ షాప్ నిషేధిత పాలసీని తీసుకొచ్చిఎత్తివేయాలని కోరారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారికి వాస్తవంగా ఎలాంటి ఉపాధి అవకాశాలు లేనట్లయితే అలాంటి వారికి ప్రభుత్వం మరో మార్గం ద్వారా ఆదాయ వనరులను సమకూర్చుకునే విధంగా వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.బెల్ట్ షాపులో ఎత్తివేత కోసం జిల్లావ్యాప్తంగా కార్యాచరణ చేపట్టి బెల్ట్ షాపుల నిషేధిత ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని వారన్నారు. ఐద్వా రౌండ్ టేబుల్ సమావేశంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శులు జిట్ట సరోజ, భూతం అరుణ కుమారి, పాదురి గోవర్ధన, నాగమణి, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, బహురోజు ఇందిరా ఎస్.కే.సుల్తానా, బొల్లెపల్లి మంజుల, వర్ణ, పుష్ప, వరంగంటి సంధ్య, ఝాన్సి, చైతన్య, శ్వేత,పోలే రేణుక, దేవిక,లక్ష్మి దాసరి సుజాత, నాగమణి పాల్గొన్నారు.

# భువనగిరి, నల్గొండలో బీజేపీ గెలుస్తుంది

## బూర నర్సయ్య మాజీ ఎంపీ

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : బీజేపీ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో అయినా మాట్లాడుతూ అయోధ్య లోమోడీ నాయకత్వంలో రామ మందిర ప్రతిష్ట బ్రమ్మందంగా జరిగింది అని అయినా అన్నారు. దేశంలో పార్లమెంట్ ఎన్నికల్లో, 400సీట్లు బీజేపీ సాధిస్తుంది అయోధ్యకు 14తారీకున కేవలం 1600రూపాయలు కె బీజేపీ పార్టీ తీసుకెలుతుంది అని ఆయన అన్నారు 10వ తారీకు భువనగిరి ప్రాంతం నుండి బీజేపీ పార్టీ తీసుకెళ్లుటుంది అని అందరు పార్టీ లకు అతీతంగా అందరు రావాలి అని ఆయన అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ముని కుమార్, బండారు




ప్రసాద్, పార్లమెంట్ కన్వీనర్ భవాని ప్రసాద్, చింత ముత్యాల రావు మునికుమార్, లింగస్వామి, యాదగిరి చారి, పాశం శ్రీనివాస్ రెడ్డి,నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్, గడ్డం మహేష్, శాంతి స్వరూప్, తదితరులు పాల్గొన్నారు.

# నేతాజి సుభాష్ చంద్రబోస్ జయంతి





నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : భారత స్వాతంత్ర్య పోరాటంలో నేతాజి సుభాష్ చంద్రబోస్ పాత్ర వెలకట్టలేనిదని జనగణమన ఉత్సవసమితి అధ్యక్షుడు అధ్యక్షుడు కర్నాటి విజయ్ కుమార్, నల్లగొండ ఆర్డీవో రవి అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రలో ఆయన జయంతి వేడుకలు, సామూహిక నిత్య జాతీయ గీతాలాపన తృతీయ వార్షికోత్సవం తో పాటు నిత్య జాతీయ గీతాలాపన నల్లగొండ వన్ టౌన్ ఏరియా విస్తరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజి సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం నేతాజికి చెందిన ఆజాద్ హిందుఫౌజ్ జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను అని చెప్పి ప్రజలను స్వాతంత్ర్య ఉద్యమానికి పురిగొల్పారని అన్నారు. దేశంలోనే తొలిసారి ఆజాద్ హిందు ఫౌజ్ పేరుతో సైన్యాన్ని ఏర్పాటు చేసి బ్రిటీష్ ప్రభుత్వంపై ప్రత్యక్ష యుద్ధం ప్రకటించారని అన్నారు. దేశాన్ని కాపాడుకోవాలంటే అహింస ఒక్కటే మార్గం కాదు, పోరాటాలు కూడా చేయాలి అంటూ గాంధీకి వ్యతిరేకంగా పోరుబాట పట్టి ఎంతోమంది దేశ భక్తులకు దిశా నిర్దేశం చేశారని అన్నారు. చివరి వరకు దేశం కోసమే బతికిన సుభాష్ చంద్రబోస్ మరణం మాత్రం నేటికీ మిస్టరీగానే మిగిలిపోయిందన్నారు. సమావేశంలో పాల్గొన్న పాండిచ్చేరి మాజీ ప్రధాన కార్యదర్శి చోల్లేటి ప్రభాకర్ మాట్లాడుతూ జైహింద్ అనే నినాదం రూపకర్త సుబాష్ చంద్రబోసే నని అన్నారు. ఇరవయ్యేళ్లకే దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన ఇండియన్ సివిల్ సర్వీసెస్‌కు ఎంపికై దేశ సేవ కోసం తన పదవిని త్రుణప్రాయంగా వదులుకున్నారని అన్నారు. గాంధీ యొక్క అహింసావాదం మాత్రమే స్వాతంత్ర్య సాధనకు సరిపోదని, పోరుబాట కూడా ముఖ్యమని భావించి జపాన్ సహాయంతో ప్రైవేటు సైన్యం ఏర్పాటు చేసుకొని బ్రిటిష్ ప్రభుత్వ వ్యతిరేక పోరాటం కొన సాగించాడన్నారు... అహింసా వాదంతో స్వాతంత్ర్య ఉద్యమం నడిపిన నేతాజి చరిత్రలో నిలిచిపోతారని భువనగిరి మాజి ఎంపి బూర నర్సయ్య గేడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్యగౌడ్, అదనపు ఎస్పి విఠల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అబ్బగోని రమేష్, జనగణమన ఉత్సవసమితి ప్రధాన కార్యదర్శి కొలనుపాక రవికుమార్, సహాయ అద్యక్షులు దోసపాటి శ్రీనివాస్, చందా శ్రీనివాస్, పోలా జనార్దన్, నాగేందర్, శ్యాంసుందర్ రెడ్డి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారులు సహకరించాలి

కనగల్, మేజర్‌న్యూస్ః మండలంలోని ధర్వేశిపురం రోడ్డు విస్తరణలో భాగంగా చెట్ల తొలగింపు, విద్యుత్తు స్తంభాల పనులు, తొలగింపు ఉన్న కారణంగా 25 వ తేదీన గురువారము ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుంది. కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖ వారికి సహకరించాలని ఏఈ చంద్రశేఖరా చారి కోరారు.

# కొండమల్లేపల్లిలో చెత్త కుప్పలో పసికందు ప్రత్యక్షం

- ఓ తల్లి మగ శిశువుకు జన్మనిచ్చి వదిలేసింది
- గ్రహణ మొరినే సమస్యన, మరి ఏమైనా కారణమా ?
- సబ్ ఇన్స్‌పెక్టర్ వీరబాబు కేసు నమోదు





కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో వాసవి బజార్లో గుర్తుతెలియని మహిళ ఒక మగ శిశువుకు జన్మనిచ్చి శిశువును చెత్త కుప్పలో వదిలేసి వెళ్లిన సంఘటన బుధవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. ఐసిడిఎస్ అధికారులు, సబ్ ఇన్స్పెక్టర్ వీరబాబు తెలిపిన వివరాలు ప్రకారం మంగళవారం రాత్రి గుర్తుతెలియని మహిళ ఒక మగ శిశువుకు నవ మాసాలు మోసి జన్మనిచ్చి స్థానిక వాసవి బజార్లో ఒక చెత్త కొంపలో ఆ మగ శిశువును వదిలేసి వెళ్లిన సంఘటన బుధవారం ఉదయం ఆ చెత్త కుప్ప చుట్టూ ఉన్న గృహాల యజమానులు ఒక శిశువు అరుపులు విని చూసి ఐసిడిఎస్ అధికారులకు, పత్రికా విలేకరులకు సమాచారం ఇవ్వడంతో ఈ నోటా నోటా పట్టణ మొత్తం కోడి కోయడం కుయ్యడం సంఘటన స్థలానికి కొండమల్లేపల్లి సబ్ ఇన్స్‌పెక్టర్ వీరబాబు సైతం సంఘటన స్థలానికి చేరుకోవడం క్షణాలలో జరిగిపోయింది. వెంటనే ఎస్ఐ వీరబాబు అంబులెన్స్‌ను తెప్పించి చెత్త కుప్పలో ఉన్న శిశువును అంబులెన్స్ సహకారంతో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రికి తరలించారు. ఈ శిశువు ఇక్కడి నుండి ప్రత్యక్షమైందా అని తెలుసుకోవడానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి గర్భిణీ స్త్రీల వివరాలను సేకరించడం మొదలుపెట్టారు. ఈ శిశువుకు జన్మనిచ్చిన వారిని తెలుసుకోవడానికి పూర్తి సమాచారం సేకరించడానికి పూర్తిగా ఆరా తీస్తున్నా రు. ఇండ్ల మధ్యలో శిశువును చెత్త కుప్పలో వదిలేసి పోవడం అందరి మనసును కలచివేసింది. ఏదేమైనా వెనుకబడ్డ ప్రాంతం దేవరకొండ నియోజకవర్గం గతంలో శిశు విక్రయాలకు నిలువుటద్దం. ప్రస్తుతం శిశు విక్రయాలను నివారించుటకు ప్రభుత్వం ఎన్నో రకాల చర్యలు తీసుకోవడంతో దిక్కుతోచని స్థితిలో శిష్యులను జన్మనిచ్చిన వెంటనే వదిలేసి పోవడం పలువురి మనుషులను కలచి వేసింది. ఏదేమైనా నియోజకవర్గం అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థ సేవకులు ప్రతి ఒక్కరు కూడా ఇటువంటి విషయాలపై ప్రత్యేక దృష్టి సాధించవలసిన అవసరం ఎంతైనా లేకపోలేదు.

# నూతన ఎమ్మెల్సీలకు శుభాకాంక్షలు

## తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ గాంధీభవన్ లో తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు ఆధ్వర్యంలో జరిగిన స్టేట్ మహిళా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్‌లో తాను పాల్గొనినట్లు తెలిపినారు. అనంతరం అనంతరం ఇటీవలే ఏమ్మెల్సీ లుగా ఎన్నికోబడిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌ని, ఎన్ఎస్ యుఐ తెలంగాణా అధ్యక్షులు బల్మూర్ వెంకట్ ని కలిసి సాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపినారు. కార్యక్రమంలోజిల్లా మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఉదయశ్రీ, మండల్ ప్రెసిడెంట్స్ శోభరాణి ఎల్లు స్వప్న, పులి సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.



# బెల్టు షాపులు బంద్ చేయించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నిర్ణయం హర్షనీయం

### టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు ఇంచార్జి జక్కలి ఐలయ్య యాదవ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు నియోజకవర్గంలో మద్యం బెల్టు షాపులు బంద్ చేయించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నిర్ణయం హర్షనీయమని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు టీడీపీ ఇంచార్జి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. బుధవారం మునుగోడు టీడీపీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరుల తో ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చని బిఆర్ఎస్ పార్టీ నూతనంగా ఏర్పడ్డ 40 రోజుల ప్రభుత్వం పై విమర్శలు చేయడం సరైన విధానం కాదనీ విమర్శించారు. గత ప్రభుత్వం అనేక పథకాల అభివృద్ధి పేరుతో లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్నారని ఆరోపించారు. ధనిక రాష్ట్రంగా ఉన్నదాన్ని అప్పులు రాష్ట్రంగా మార్చారని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు రైతు రుణమాఫీ చేయలేదని ఇప్పుడు రైతు రుణ మాపి పై బిఆర్ఎస్ పార్టీ మాట్లాడం ఏమిటని ప్రశ్నించారు. మునుగోడు నియోజకవర్గంలో ఉన్న ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకవెల్లి పరిష్కారం అయ్యే విధంగా ప్రజల పక్షన కృషిచేస్తామని చెప్పారు. ప్రజలందరు మద్దతు ఇచ్చి గ్రామాలలో మద్యం బెల్టు షాపులు లేకుండా చేయాలన్నారు. బెల్టు షాపులను ప్రోత్సహించే మద్యం దుకాణం వ్యాపారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో టీడీపీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మక్కెన అప్పారావు మండల పార్టీ అధ్యక్షులు దోమల వెంకన్న, మొగుదాల పార్వ తమ్మ, నాయకులు పగడాల లింగయ్య, పుప్పాల యాదయ్య, పొడపంగి సైదులు, మేకల యాదయ్య, మంగి మహేష్, ఇటుకలపాటి ఆరోగ్యం, పందుల నరసింహ, దానబోయిన నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డికి వినతి పత్రం ఇచ్చిన బుగ్గ మైసన్న


భువనగిరిటౌన్ మేజర్‌న్యూస్ః భువనగిరి కేంద్రంలో నిర్మాణంలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబెద్కర్ భవనానికి "అంబెద్కర్ స్టడి సెంటర్"గా ఏర్పాటు చేయాలని కోరుతు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డికి తెలంగాణ అసైన్ భూ రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసన్న వినతి పత్రంను అందజేసారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర ఎస్సీ డిపార్ట్‌మెంట్ కన్వీనర్ పులిగిల్ల బాలయ్య, భూ రక్షణ సమితి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి మాజీ సర్పంచ్ చుక్క స్వామి, ఎర్ర శ్రీరాములు, ఎస్సీ సెల్ భువనగిరి మండల అధ్యక్షులు మాజీ ఎంఈఓ రవి వర్దన్ తదితరులు పాల్గోన్నారు.



# ముస్తాబైన మెహబూబా దర్గా

### - నేటి నుంచి ఉర్సు ఉత్సవాలు

### - శుక్రవారం పకీర్ల విన్యాసాలు, మేళతాళాలతో గంధం ఊరేగింపు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : గత 30 ఏళ్ళ కింద మండల పరిధిలోని దుపహాడ్ గ్రామంలో కొలువైన మెహబూబా సుభాని యొక్క ఉర్సు ఉత్సవాలు ప్రతియేడులాగానే గురువారం ప్రారంభమవనున్నాయి. ఈ సందర్భంగా ఉర్సు నిర్వాహకులు గోపగాని సందీప్ మాట్లాడుతూ గురువారం ప్రధాన దర్గా అయినటువంటి జాన్ పహాడ్ నుండి గంధం గ్రామానికి తీసుకొని వస్తారని తెలిపారు. గురువారం తీసుకొచ్చిన గంధాన్ని శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు భాజాభజంత్రీల, మేళతాళాలు, పకీర్ల విన్యాసాల నడుమ ఊరేగింపుగా ఉర్సు నిర్వాహకులైన తమ కుటుంబీకులు దర్గా వద్దకు తీసుకొని వస్తారని, వివిధ మండలాల, గ్రామాల నుండి విచ్చేసిన భక్తులు మొక్కులు చెల్లించేందుకు అధిక సంఖ్యలో హాజరవుతారని దీంతో పాటుగా దర్గా వద్ద వెలసిన నాగదేవతకు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారని వారు తెలిపారు. గంధం దర్గా వద్దకు చేరుకున్న తర్వాత అగ్నిగుండం నిర్వహించబడుతుందని, శనివారం దీపారాధనతో ఉర్సు ఉత్సవాలు ముగుస్తాయని వారన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు గోపగాని వెంకటేశం, హుస్సేన్, గురవయ్య, సైదులు, మేనేజ్మెంట్ గోపగాని సందీప్ భక్తుల సౌకర్యార్థం దర్గా వద్ద మౌలిక సదుపాయాలు కల్పించినట్లు, భక్తులందరూ ఉర్సు ఉత్సవాలకు పెద్ద ఎత్తున పాల్గొని మెహబూబా సుభాని దీవెనలు పొందాలని తెలిపారు.

# పాఠశాలకు మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యత నాది విద్యార్థుల సంఖ్య పెంచే బాధ్యత మీది

### మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి - పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం

### - ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి లక్ష్మి దంపతులకు ఘన స్వాగతం పలికిన కొంపల్లి గ్రామస్థులు, విద్యార్థులు

### - ఊకొండిలో 16 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయమును ప్రారంభించిన ఎమ్మెల్యే





మునుగోడు, మేజర్‌న్యూస్ : పాఠశాలకు మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యత నాది విద్యార్థుల సంఖ్య పెంచే బాధ్యత మీది అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. బుదవారం మండలంలోని కొంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ సహకారంతో రూ. 30 లక్షలు వెచ్చించి, నూతనంగా నిర్మించిన 3 తరగతి గదులను ప్రారంభించిన కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్‌పర్సన్ సతీమణి కోమటిరెడ్డి లక్ష్మీతో కలిసి ప్రారంభించి నారు. మరో మూడు తరగతి గదులకూ శంకుస్థాపన చేశారు. పాఠశాల తరగతి గదుల భవన ప్రారంభోత్సవం సందర్భంగా కొంపల్లి ఉన్నత పాఠశాలకు చేరుకున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మి దంపతులకు గ్రామస్తులు స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికినారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటి రెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇక్కడ విద్యార్థులు బాగుపడాలని ఆలోచన చేసి మా అత్తమ్మ పేరు మీద 30 లక్షలు వ్యయం చేసి నిర్మించిన కార్యక్రమం అన్నారు. ముందు ముందు ఇలాంటి సహాయాన్ని ప్రతి పాఠశాలకు ఎంతో చేయాలని ఆగభవంతుని ఎప్పుడు ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. అనంతరంకోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ నేను ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు ఈ పాఠశాలకు వచ్చి చూస్తే తరగతి గదులు కూలే స్థితిలో ఉన్నాయి అని గుర్తుకు చేశారు. ఆ రోజుల్లో రెండు కోట్ల రూపాయల వ్యయంతో వీటిని నిర్మించాలనే ఆలోచన వచ్చింది అన్నారు. ఈ పాఠశాలలో ఉన్న పెండింగ్ సమస్యలన్నీ విడుదలవారీగా పరిష్కరిస్తానని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ పాఠశాలలో 400 మంది విద్యార్థులు ఉండేలా చూడాలని ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులను ఆదేశించారు. ప్రతి పాఠశాలలో 40 మంది విద్యార్థులు ఉండేలా చూడాలి కోరారు. అనంతరం ఊకొం డి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం 16 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించినారు. బెల్ట్ షాపులను మూసివేయాలని గ్రామస్తులు మహిళలతో ప్రమాణం చేయించారు బెల్ట్ షాపులు మూసివేసినట్లయితే అధిక నిధులు కేటాయించి గ్రామాలకు అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, ప్రముఖ వ్యాపారవేత్త వేదిరే మేఘనా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమన పల్లి సైదులు, ఊకొండి ఎంపిటిసి పొలగొని విజయలక్ష్మి సైదులు, సర్పంచ్‌లు కొంపెల్లి జాల వెంకటేశ్వర్లు, నడింపల్లి యాదగిరి, జక్కలి శ్రీనివాస్, పగిల్ల బిక్షం, తాటికొండ సైదులు, పందుల మారయ్య, మండల కాంగ్రెస్ యువ నాయకులు మాదగోని ఋషికేషి గౌడ్, కొంపెల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు లెంకల శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ జీడిమెట్ల యాదయ్య తదతరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పత్రికలు పనిచేస్తాయి

### సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ









నూతనకల్, మేజర్‌న్యూస్ : ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పత్రికలు పనిచేస్తాయని సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డిలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సూర్య దినపత్రిక క్యాలెండరును ఆవిష్కరించి మాట్లాడారు. పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలిచి సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకు వచ్చినప్పుడే ప్రజా సమస్యలు పరిష్కరించబడతాయని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై సిహెచ్ నరేష్ మాట్లాడుతూ నిజమైన సమస్యలను నిర్మొహమాటంగా, నిర్భ యంగా రాస్తూ ఎప్పటికప్పుడు సమస్యను వెలికితీస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యత వార్తాపత్రికల పైనే ఉన్నదని అన్నారు. ఈ ఆవిష్కరణలో సర్పంచులు గుర్రం సత్యనారాయణ, బదావత్ సావిత్రి చక్రధర్, ఏఎస్ఐ వెంకటేశ్వర రెడ్డి, నాయకులు జలగం యోగానందం, లింగాల రామచంద్రయ్య, లింగాల వెంకన్న, గుర్రాల అశోక్, మారగాని రమేష్ గౌడ్, గొడిశాల లింగన్న గౌడ్, వెంకటేష్, మల్సూర్ ఉన్నారు.

# కార్మిక, కర్షకనేత చంద్రన్న

## చంద్రన్న ఆశయ సాధనకు కృషి

## పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేసిన నేత చంద్రన్న

## దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్



దేవరకొండ, మేజర్న్యూస్ : కార్మిక, కర్షక పక్షపాత హన్మంత్ చంద్రన్న అని దేవరకొండ మాజీ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలో మాజీ సర్పంచ్ హన్మంత్ చంద్రన్న 19వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రన్న ఆశయ సాధనకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేసిన నేత చంద్రన్న అని ఆయన కొనయాడారు. ప్రజా ప్రతినిధులకు ఆదర్శంగా ఉన్న నాయకుడు హన్మంత్ చంద్రన్న అని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వాడిత్య రమేష్, జడ్పీటీసీ మారుపాకుల అరుణ సురేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు టివిఎన్ రెడ్డి, ముత్యాల సర్వయ్య, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్విటి, హన్మంత్ శ్రీనివాస్ గౌడ్, హన్మంత్ సాయి, ముడవత్ జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే కుంభం



వలిగొండ, మేజర్ న్యూస్ : గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని జాలు కాలువ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని నాతాళ్ళగూడెం గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనాలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నామని అన్నారు అంతేకాకుండా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కలిసి ధర్మారెడ్డి పల్లి బునాయాది గాని కాలువ ఫిలాయిపల్లి కాలువ పనులను వెంటనే పూర్తి చేయాలని కోరాడం జరిగిందని అదేవిధంగా ఆర్అండ్బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ని కలిసి రోడ్ల సమస్యలు పరిష్కరించాలని అడిగామని రాబోయే రోజుల్లో మండలంలోని గ్రామాలలో మిగిలిన పనులను పూర్తి చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజు, జెడ్పిటిసి వాకిటి పద్మా అనంత రెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు, ఉమా బాల నరసింహ, సర్పంచులు ఉలిపే మల్లేశం, మద్దెల సందీప్ గౌడ్, బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్, ఎంపీటీసీలు మోటే నరసింహ, నోముల మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, నాయకులు తుమ్మల యుగేందర్ రెడ్డి, గరిసే రవి, గుర్రం లక్ష్మారెడ్డి, కంకల కిష్టయ్య, కాసుల పల్సం సతీష్ గౌడ్, వెంకన్న, బత్తిని సహదేవ్, మహమ్మద్ అబ్దుల్ రావుఫ్ ఎలిమి నేటి సత్యనారాయణ, మహమ్మద్ అబ్దుల్ సమద్ ఈతాప రాములు, దేగల అంజయ్య యాదవ్, జంగారెడ్డి, ఆయా గ్రామశాఖల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



యాదగిరి కొండ, మేజర్న్యూస్ : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం సుప్రభాతంతో కైంకర్యాలు మొదలై శయనోత్సవముతో ముగిశాయి. ఉదయం బాల భోగం స్వామి వారి అభిషేకము చేశారు. ఉదయం ఏడు గంటలకు దర్శనాలు ప్రారంభమైనాయి. ఉదయం నారసింహ హెూమం, నిత్య కళ్యాణం ప్రధానాలయంలో నిర్వహించారు. అనంతరం 12 గంటలకు స్వామివారి నివేదన అనగా ఆరగింపు అనంతరం దర్శనాలు ప్రారంభం సాయంత్రం వేళ స్వామి అమ్మ వారి జోడు సేవ రాత్రి 7 గంటల 30 నిమిషములకు స్వామివారి అమ్మవారికి సహస్రనామార్చన రాత్రి 8:15 నిమిషములకు దర్శనాలు ప్రారంభం రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన రాత్రి 9 గంటల 45 నిమిషము లకు ద్వారబంధన. బుధవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 16,80,479.

# పేదరిక నిర్మూలనే ఎల్ఐసి ధ్యేయం

## కొడారి వెంకటేష్ సామాజిక కార్యకర్త



యాదాద్రి భువనగిరి, మేజర్న్యూస్: భారతదేశంలో పేదరిక నిర్మూలనకు ఎల్ఐసి ఎంతో కృషి చేస్తుందని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అన్నారు. బుధవారం స్థానిక ఎల్ఐసి కార్యాలయంలో జరిగిన 75 సంవత్సరాల గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన అతిథిగా పాల్గొని మాట్లాడారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సారాలు, 75 వ గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో 30 కోట్ల మంది జనాభాలో పదికోట్ల మంది పేదలుండేవారని, నేడు 140 కోట్ల జనాభాలో 80 కోట్ల మంది జనాభా పేదరికంలో ఉన్నారని ఆయన అన్నారు. దేశంలోని పేదరిక నిర్మూలనకు ఎల్ఐసి చేస్తున్న కృషి గొప్పదని అన్నారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు, ఎల్ఐసి బాసటగా నిలిచి వారి పిల్లలను ఆదుకుంటుందని ఆయన అన్నారు. నేర్చుకున్న ప్రతి అక్షరం ఏదో ఒక చోట ఉపయోగపడుతుందని, అలాగే దాచుకున్న ప్రతి రూపాయి మన కుటుంబాన్ని ఆదుకుంటుందని ఆయన అన్నారు. నేర్చుకున్న ప్రతి అక్షరం ఏదో ఒక చోట ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. భారతదేశంలో ప్రతి రూపాయి మన కుటుంబాన్ని ఆదుకుంటుందని అన్నారు. భారతదేశంలో ఎల్ఐసి ఉద్యోగులు,ఏజెంట్లు, సిబ్బంది ఒక ఉమ్మడి కుటుంబం లాగా పనిచేస్తున్నారని, ఆయన అన్నారు. రాజకీయ నాయకుల ప్రకటనలతో ఎల్ఐసి పాలసీదారులు ఆయోమయంలో పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎల్ఐసి భువనగిరి బ్రాంచి మేనేజర్ బి. సత్తయ్య, ఆల్ ఇండియా ఎల్ఐసి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు, బి. కృష్ణయ్య, కార్యదర్శి వెంకటేశం, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు మండల అభివృద్ధికి విశేష కృషి

## – చిలుకూరు ఎంపిపి బండ్ల ప్రశాంతికోటయ్య

చిలుకూరు, మేజర్న్యూస్ : చిలుకూరు మండలం అభివృద్ధికి విశేష కృషిచేస్తానని చిలుకూరు ఎంపిపి బండ్ల ప్రశాంతికోటయ్య అన్నారు. బుధవారం ఎంపిపి కార్యాలయంలో ఆర్థిక సంఘం నిదులపై ఎంపిటిసిలతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఎంపిపి బండ్ల ప్రశాంతి కోటయ్య మాట్లాడుతూ 2024-25వ ఆర్థిక సంవత్సరమునకు సంబందించి చిలుకూరు మండలంకు రూ. 28,12,917/-లు నిధులు మంజూరు అయినట్లుగా ఈ నిదులను ప్రభుత్వం కేటాయించిన 42 పనులలో మండలంకు సంబందించి వాటిని ఎంపికచేసి ఎంపీటీసిల తీర్మానంతో పనులు చేయనున్నట్లు తెలిపారు. అలాగే చిలుకూరు మండలంలో నెలకొన్న ప్రధాన సమస్యలపై దృష్టిపెట్టి వాటిని పరిష్కరించే దిశగా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పి కో-ఆప్షన్ సభ్యులు జానిమియా, ఎంపిడిఓ ఈదయ్య, ఎంపిటీలు,పాల్గొన్నారు.

# పరిటాల రవీంద్ర వర్ధంతికి హాజరైన నాయకులు



కోదాడ రూరల్, మేజర్న్యూస్ : అనంతపురం జిల్లాలోని వెంకటాపురంలో జరిగిన పరిటాల రవీంద్ర వర్ధంతికి స్థానిక టీడీపీ నాయకులు హాజరయ్యారు. రవీంద్ర సమాధి వద్ద నివాళులర్పించారు. టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర్రావు, ఉన్నం హనుమంతరావు, ఉప్పుగండ్ల శ్రీనివాసరావు, పిట్టల శోభన్ బాబు, షేక్ హబీబ్, ఏటుకూరి సురేష్, గుంటుపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తాం పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తాం

## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

## పిఆర్టియు తెలంగాణ క్యాలెండర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



మునుగోడు, మేజర్న్యూస్ : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తాం పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తాం అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. బుదవారం మండలంలోని కొంపల్లి గ్రామంలో పిఅర్టియు తెలంగాణ నూతన సంవత్సర 2024 క్యాలెండర్ను మండల శాఖ ఆధ్వర్యంలో ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు ఏమి ఉన్న నా దృష్టికి తీసుకు రావాలని అన్నారు.పాఠశాలల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకర భిక్షం గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని భాస్కర్ గౌడ్, మండల విద్యాధికారి కూకుట్ల నరసింహ, కొంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర నాయకులు ఎలిషా సార్, చంద్రం సార్, భద్రయ్య సార్, పిఆర్టియు తెలంగాణ మునుగోడు మండల అధ్యక్షులు గొడ్డటి నరసింహ, మండల ప్రధాన కార్యదర్శి మిర్యాల మురళి, ఉపాధ్యక్షులు పెట్టేటి సైదులు, కోశాధికారి గడ్డం వెంకటయ్య, కార్యదర్శి విద్యాసాగర్, ముఖ్య సలహాదారు రామేశ్వర్ సార్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, బాలరాజు సార్, అంజిరెడ్డి సార్, పద్మావతి మేడం, నాగమణి మేడం, జ్యోతి మేడం, యాదమ్మ మేడం, శ్రీనివాసులు సార్, శ్రీనివాస్ సార్, విష్ణుమూర్తి సార్, విశాలాక్షి మేడం, కోటేశ్వరరావు సార్, మోహన్ సార్, సుమిత్ర మేడం, అన్నమేరి మేడం, పారిజాత మేడం, జ్యోతి మేడం, ప్రదీప మేడం, అపర్ణ మేడం, జయ శ్రీ మేడం, నూర్జహాన్ మేడం, ధనమ్మ మేడం మరియు పిఆర్టియు తెలంగాణ శ్రేణులు పాల్గొన్నారు.